ఆదాయంపై నజర్



ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం

కేఎంసీలో అదనపు నిర్మాణాలకు పన్నులు విధించేలా చర్యలు

- అసెస్‌మెంట్ల పరిశీలనకు ప్రత్యేక బృందాలు
- రూ.34 కోట్లకు పైగా పన్నులు వసూలు చేసేందుకు ప్రణాళికలు

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నగర పాలకసంస్థ పాలనా వ్యవస్థ, అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ అంతా కార్పొరేషన్‌కు వచ్చే ఆదాయంపైనే ఆధారపడి ఉంది. మెరుగైన పౌరసేవలు అందించేందుకు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులను సమకూర్చేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుతం కార్పొరేషన్‌కు వస్తున్న ఆదాయాన్ని మరింతగా పెంచేందుకు కమిషనర్ అభిషేక్ అగస్త్య ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ నెల 13న కేఎంసీలో జరిగిన సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం కార్పొరేటర్ల సూచనలను పరిగణలోకి తీసుకొని కేఎంసీకి ఆదాయం పెరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. దీంతో నగరంలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని ఆదాయాన్ని మరింతగా పెంచేలా ప్రణాళికలు రచిస్తున్నారు. కేఎంసీకి ప్రధాన ఆదాయం వనరుగా ఉన్న ఇంటి పన్నుల వసూళ్లను పెంచేందుకు కసరత్తు ప్రారంభించారు.

అదనపు నిర్మాణాలపై ఫోకస్..

నగరం విస్తరించడంతో పాటు ఇక్కడ నివాసం ఉండే వారి సంఖ్య భారీగా పెరిగింది. దీంతో ఇంటి యజమానులు తమ అవసరాలకు పాత భవనాలకు అదనపు నిర్మాణాలను చేపట్టినా పాత పన్నులే నమోదవుతున్నాయి. మున్సిపల్ లెక్కల ప్రకారం ఒక భవనానికి అదనపు నిర్మాణాలు జరిగితే వాటి కొలతలు ఆధారంగా పన్ను పెంచాల్సి ఉంటుంది. ఇంటి యజమానులు కొత్త పన్ను కోసం దరఖాస్తు చేసుకోకపోవడంతో మున్సిపాలిటీకి పెరగాల్సిన ఆదాయం పెరగడం లేదు. నగరంలోని రెవెన్యూ డివిజన్ల వారీగా అసెస్‌మెంట్లను పరిశీలించి, అదనపు నిర్మాణాలను, పన్ను నమోదు కాని భవనాలను గుర్తించి వాటి కొలతలు తీసుకునే పనిలో మునిగారు. ఇక దశాబ్దాల క్రితం పన్నులే చెల్లిస్తున్న అసెస్‌మెంట్లను గుర్తించి, పన్ను రివైజ్ చేస్తున్నారు.

బృందాల వారీగా కేటాయించిన రెవెన్యూ వార్డులు, అసెస్‌మెంట్ల సంఖ్య..

బృందం సంఖ్య	రెవెన్యూ వార్డులు	అసెస్‌మెంట్లు
1	1, 2	5,519
2	3	4,111
3	4	2,951
4	5, 6	9,548
5	7, 8	4,907
6	9, 10	5,346
7	11	7,357
8	12, 13	3,997
9	14, 15(1–5)	8,432
10	15(6–9)	5,698
11	15(10–17)	5,767
12	15(18–21)	2,807
13	16, 17	4,039
14	18, 19, 20	4,774

బృందాలు ఏర్పాటు..

నగరంలో అదనపు నిర్మాణాలు, పాత పన్నులు నమోదవుతున్న అసెస్‌మెంట్లను పరిశీలించేందుకు అధికారులు 20 రెవెన్యూ డివిజన్లకు సంబంధించి 14 బృందాలను ఏర్పాటు చేశారు. వీరు ఆయా రెవెన్యూ డివిజన్లలో అన్ని ఇళ్లను, వాటి అసెస్‌మెంట్ నంబర్లను తదితర వివరాలను పరిశీలించనున్నారు. బృందాల సభ్యులు పరిశీలించి సేకరించిన వివరాలను ఆగస్టు 10 లోగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లకు అందజేయాల్సి ఉంటుంది. బిల్లు కలెక్టర్లు సేకరించిన వివరాల ప్రకారం పన్నులు పెంచాల్సిన అసెస్‌మెంట్ వివరాలను గుర్తించి వారికి అదనపు పన్నును నమోదు చేయనున్నారు. రూ.32 కోట్ల వరకు ఇంటి పన్నును వసూలు చేయాలని ప్రస్తుత అధికారిక లెక్కలు చెప్తుండగా, అదనపు నిర్మాణాలకు విధించే పన్నుతో పాటు పాత పన్నులను రివైజ్ చేయడంతో సుమారు రూ.2 కోట్లకు పైగా పన్ను అదనంగా రాబట్టవచ్చని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో పన్నుల కింద రూ.34 కోట్లు వసూలు చేయాలని అధికారులు నిర్ణయించినట్లు సమాచారం.

క్లుప్తంగా

అనాథ విద్యార్థినికి చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న దంపతులు

తిరుమలాయపాలెం: మండలంలోని బచ్చోడు గ్రామానికి చెందిన తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థిని కొమర సాత్వికకు వరంగల్ జిల్లా గీసుగొండకు చెందిన పెగళ్లపాటి గీత లక్ష్మీనారాయణ దంపతులు రూ.50 వేల ఆర్థిక సాయంతో చేయూత అందించారు. బచ్చోడుకి చెందిన కొమర సాత్విక తల్లిదండ్రులిద్దరూ మృతిచెందడంతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూనే హైదరాబాద్‌లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ చదువుతోంది. ఆమె కాలేజీ ట్యూషన్ ఫీజు, హాస్టల్ ఫీజు చెల్లించడానికి ఇబ్బందులు పడుతుండగా తన పరిస్థితి గీసుకొండలో ఉంటున్న తన పెద్దమ్మ లక్ష్మీనారాయణ దంపతులకు తెలిపింది. ఈ మేరకు వారు ఒక సంవత్సరం హాస్టల్ ఫీజు రూ.50వేల నగదు అందజేశారు. ఈ మేరకు దంపతులను గ్రామస్తులు అభినందించారు.

బాధిత కుటుంబాలకు..

ఖమ్మంరూరల్: మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డుకు చెందిన ఈగ రాజిరెడ్డి, ఎండీ.షబ్బీర్‌లు ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు ఖమ్మం గ్రానైట్ ఫ్యాక్టరీ, గ్రానైట్ లారీల ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ 7.8 లక్షలు అందించారు. గ్రానైట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్, జనార్ధన్, వెంకటేశ్వరరావు, వి.వెంకటరమణ, రామయ్య, డి.రాజేష్, రఘునందన్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఖమ్మం సహకారనగర్: ఉపాధ్యాయ బదిలీల్లో అక్రమాలకు పాల్పడిన ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏవి నాగేశ్వరరావు, ఎస్.విజయ్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం రాత్రి డీఈఓ సోమశేఖర శర్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ బదిలీల్లో భార్యభర్తలు ఒకే చోట కోరుకోవాల్సి ఉన్నా హెచ్‌ఆర్‌ఏ కోసం ఖమ్మం నగరానికి సమీపంలో ఎంచుకున్నారని, అలాంటి 24 మందికి షోకాజ్ నోటీసులు ఇచ్చి డీఈఓ చేతులు దులుపుకున్నారన్నారు. సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ దృష్టికి తీసుకెళ్లనున్నామన్నారు. నాయకులు వెంకటేశ్వరరావు, నర్సింహారావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను వెంటనే అమలుచేయాలి

ఖమ్మం మామిళ్లగూడెం: ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవీ.కృష్ణారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం మయూరిసెంటర్‌లోని అమరవీరుల స్తూపానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మెర రామ్మూర్తి, నరేందర్, లింగబోయిన సతీష్, పద్మాచారి, విజయకుమార్, వీరన్న, రాంబాబునాయక్, శ్రీనివాస్‌నాయక్, ఎస్డీబురాన్, ఎస్‌కె.అబ్బాస్‌అలీ, ఎండి.ఆసీఫ్‌అలీ, నాగేశ్వరరావు, కోటేశ్‌యాదవ్, వసీంఖాన్, భాస్కర్ రెడ్డి, వీరబాబు, రెడ్డిబోయిన వరలక్ష్మి, అనంతలక్ష్మి, స్వరూపరాణి, ధనలక్ష్మి, విక్టోరియా, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయండి

తిరుమలాయపాలెం: తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని వంద పడకల ఆస్పత్రిని ఇక్కడే ఉంచాలని కోరుతూ సోమవారం ఆస్పత్రి ఎదుట చేపట్టే మహాధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం రిలే నిరహార దీక్షలలో నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్ము శ్రీను, మట్టి దుర్గాప్రసాద్, గంట కృష్ణ, స్వామి, గుగ్గిళ్ల అశోక్, శ్రీను, వెంకటేష్, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, కొమ్ము నితీష్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	కల్కి
వినోద	డెడ్‌పూల్ అండ్ ఉల్వరైన్
సాయిరాం	డెడ్‌పూల్ అండ్ ఉల్వరైన్
ఆదిత్య	డెడ్‌పూల్ అండ్ ఉల్వరైన్
శ్రీనివాస	రాయన్
సినీ గెలాక్సీ	పురుషోత్తముడు

- ఖమ్మం గాంధీచౌక్

అమరుల ఆశయ సాధనకు పోరాడుదాం



మాట్లాడుతున్న కూనంనేని సాంబశివరావు

ఖమ్మంమయూరిసెంటర్: ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడి అమరులైన వారి ఆశయ సాధనకు పోరాడాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. సీపీఐ నాయకులు బాల నాగేందర్‌రెడ్డి ప్రథమ వర్ధంతి సభ ఆదివారం ఖమ్మం రోటరీ నగర్‌లోని సిటీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాగేందర్‌రెడ్డి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేశారని, నిస్వార్థంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసేవారన్నారు. చింతకాని మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, మాజీ ఎమ్మెల్యే పువ్వాడ నాగేశ్వరరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రా బాబు, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, నాయకులు శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వరరావు, పోటు కళావతి, తాటి నిర్మల, మల్లేష్, గాంధీ, ఏసు, రవి, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పెట్టుబడి సాయం అందించాలి

కామేపల్లి: రైతులకు పెట్టుబడి సాయం వెంటనే అందించాలని కొండాయిగూడెం పెద్దచెరువు ఆయకట్టు మాజీ చైర్మన్ యలమద్ది అప్పారావు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం పండితాపురం గ్రామంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.. రైతులు వానాకాలం సీజన్ పంటలు ముమ్మరంగా సాగు చేస్తున్నారని, సాగుకు పెట్టుబడి సాయం అందించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా సాయం అందించి అండగా నిలవాలన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న ప్రసాద్

ఖమ్మంవ్యవసాయం: విద్యుత్‌శాఖలో అనేక ఏళ్లుగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని యూఈఈయూ(సీఐటీయూ) కంపెనీ కార్యదర్శి ఎం.ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం నగరంలోని యూనియన్ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. కార్మికులపై పనిభారం పెరుగుతుందన్నారు. నూతన నియామకాలు లేవని, కార్మికులకు, ఉద్యోగులకు ప్రమోషన్లు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగేశ్వరరావు, పుష్పవాణి, రాజశేఖర్, దావూద్, వెంకటేశ్వర్లు, సీతయ్య, శ్రీను, కమలాకర్, కృష్ణారావు, రామయ్య పాల్గొన్నారు.

బిల్లులు చెల్లించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

నేలకొండపల్లి: రాష్ట్ర ప్రభుత్వ మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు ఇచ్చిన తరువాతనే ఎన్నికలు నిర్వహించాలని సర్పంచ్‌ల సంఘం మండల మాజీ అధ్యక్షుడు గండు సతీష్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పంచాయతీల అభివృద్ధికి అందినకాడికల్లా అప్పులు తెచ్చి పెట్టారన్నారు. ఎంతో మంది సర్పంచ్‌లు అప్పుల ఊబిలో ఉన్నట్టు తెలిపారు. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు అవుతున్నా పెండింగ్ బిల్లులపై మాట్లాడటం లేదన్నారు. పెండింగ్ బిల్లులపై క్షేత్రస్థాయిలో ఆందోళనలు చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తామన్నారు.

జ్వరంతో మృతి

తిరుమలాయపాలెం : మండలంలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన జడల శ్రీనివాస్(50) జ్వరంతో బాధ పడుతూ ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆదివారం రాత్రి మృతిచెందాడు. గ్రామంలో కొంత కాలంగా పలువురికి విషజ్వరాలు వ్యాప్తి చెందాయి. పలువురు డెంగీ, వైరల్ జ్వరాల బారిన పడి ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

వృద్ధులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రమోహన్

ఖమ్మం మామిళ్లగూడెం: భవిష్‌త్‌లో వృద్ధుల సంఖ్య రెట్టింపు అవుతున్న క్రమంలో వృద్ధులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, వారి వసతుల గురించి చర్యలు తీసుకోవాలని సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ కోరారు. ఆదివారం ఖమ్మం ఎంబీ.ఫంక్షన్‌హాలులో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇప్పటి వరకు 276మంది వయోవృద్ధుల పోషణ భృతికి పరిష్కారం చూపించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు, వయో వృద్ధులు రాయల వెంకటేశ్వర్లు, ఉన్నం వెంకయ్య, మేకల భిక్షమయ్య, మున్నయ్య, శ్రీనివాసరావు, ఝాన్సీరాణి, శ్రీలక్ష్మి, సుబ్బయ్య, డాక్టర్లు సుశీల, విజయలక్ష్మిలను సన్మానించారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి సాదినేని జనార్దన్‌రావు, ఉపాధ్యక్షుడు సుబ్బయ్య, నాగేశ్వరరావు, సూర్యప్రకాశరావు, నరసయ్య, శ్రీహరి, సత్యనారాయణ రెడ్డి, వీరభద్రం, ఉపేందర్‌రెడ్డి, రాధాకృష్ణ, జెల్లా వెంకటేశ్వర్లు, పుల్లారావు, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు, టీ.జనార్దన్‌రావు, జగన్‌మోహన్ రావు, తాత రాఘవయ్య, యాకుబ్ బేగ్, కుటుంబరావు, రచ్చరామారావు, నరసింహారావు పాల్గొన్నారు.

'రాయల'కు సన్మానం..



రాయల నాగేశ్వరరావును సన్మానిస్తున్న గ్రానైట్ అసోసియేషన్ నాయకులు

ఖమ్మంఅర్బన్: ఖమ్మం గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని ఒక ఫంక్షన్‌హాల్‌లో రాష్ట్ర చిన్నతరహా పరిశ్రమల గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఆత్మీయ అభినందన సభ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టైల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, గ్రానైట్ స్లాబ్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పారా నాగేశ్వరరావు, సాధు రమేష్‌రెడ్డి, నాయకులు వేముల రవికుమార్, యుగంధర్, శ్రీధర్, హర్దీస్ చౌదరి, వసంత్‌పటేల్, అశోక్ జైన్, భవార్ చౌదరి, పంకజ్ అగర్వాల్, లాల్ చంద్‌సైన్, రాజారాం దేవసి, అనుజ్ ఖండేల్‌వాల్, ఆనంద్‌జైన్, ప్రదీప్‌సోని, మురళీ శర్మ, ప్రదీప్‌జైన్, ఉత్తమ్ రాజ్‌పురోహిత్, లాలారామ్ గుర్జార్, బవార్ గుర్జార్, కేసార్ చౌదరి, మహేందర్, పంకజ్, సంజయ్ రాజ్‌పురోహిత్, కేవ్రాజ్ దేవసీ, దీపక్ సైనీ ఉన్నారు.

న్యాయ కళాశాల ప్రిన్సిపాల్‌కు..

ఖమ్మం సహకారనగర్: కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యుడిగా ఎంపికైన యూనివర్సిటీ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.సుదర్శన్‌కు నగరంలోని ఆదివారం ఘనంగా సన్మానించారు. మహ్మద్ పఠాన్ ఖాన్, జయప్రకాశ్, వేణు, కిషోర్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల్లో సత్తా చాటాలి

నేలకొండపల్లి: పంచాయతీ ఎన్నికలలో బీజేపీ సత్తా చాటాలని పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ సూచించారు. మండలంలోని కొత్తకొత్తూరులో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రానున్న పంచాయతీ ఎన్నికలలో బీజేపీ ఎక్కువ స్థానాల్లో గెలుచుకునేందుకు కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని, కాంగ్రెస్ వైఫల్యాలపై, స్థానిక సమస్యలను పట్టించుకోని వైనంపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు తొగాటి నాగచారీ, మూడు రమేష్, జడ కోటేశ్వరరావు, గోనుగుంట్ల వీరయ్య, పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి, పానుగోటి నాగయ్య తదితరులు పాల్గొన్నారు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ఖమ్మంరూరల్: మండలంలోని ఏదులాపురంలో లబ్ధిదారులకు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సిఫారసుతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రైతుసంఘం నాయకులు ఎం.విష్ణువర్ధన్‌రెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. పి.దినేష్, వెంకటరెడ్డి, మధు, ఉపేందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. .

కోచింగ్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



కూసుమంచి: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న మంత్రి పొంగులేటి

కూసుమంచి: కోచింగ్ క్యాంపును పాలేరు నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. నియోజకవర్గంలో పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న నిరుద్యోగ యువతకు చేయూతనిచ్చేందుకు రైట్‌ఛాయిస్ అకాడమీ సహకారంతో త్వరలో జరిగే గ్రూప్ 2, 3 ఉద్యోగాలతో పాటు ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు పొంగులేటి శ్రీనన్న నిరుద్యోగ కానుక పేరిట కోచింగ్ క్యాంపు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆదివారం క్యాంపు పోస్టర్లను కూసుమంచిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ మాట్లాడుతూ.. శిక్షణ పొందాలనుకునే వారు ఆగస్ట్ 9లోగా తమ వివరాలను 8985096699కు వాట్సాప్ చేయాలన్నారు. శిక్షణ పొందే వారికి ఉచిత బోధనతో పాటు స్టడీ మెటీరియల్‌ను అందించనున్నట్లు తెలిపారు.

కవికి సన్మానం..

నేలకొండపల్లి: మండలంలోని అనాసాగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ప్రముఖ కవి చిలకబత్తిని వీరబాబును మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సన్మానించారు. ఆర్‌కె.కళా సాంస్కృతిక ఫౌండేషన్ అందించిన మహాత్మాగాంధీ సేవా పురస్కారం ఆదివారం మంత్రి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ మేరకు కవి వీరబాబు దంపతులను సన్మానించి, అభినందించారు. సమాజానికి ఉపయోగపడే విధంగా రచనలు, కవిత్వాలు రాయాలన్నారు.

నివాళి..

కూసుమంచి: మండలంలోని జుజుల్‌రావుపేట గ్రామానికి చెందిన మాజీ వ్యవసాయ మార్కెట్ ఉద్యోగి, కాంగ్రెస్ నాయకులు నాగండ్ల నర్సింహారావు మృతిచెందగా ఆదివారం ఆయన మృతదేహాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సందర్శించి నివాళులర్పించారు. మంత్రితో పాటు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ ఉన్నారు.

ఆస్పత్రి స్థాయిని 600 పడకలకు పెంచుతా..

- బాధితులకు భరోసా కల్పించాలి
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



కలెక్టర్‌కు సూచనలు ఇస్తున్న మంత్రి తుమ్మల

ఖమ్మంవైద్యవిభాగం: ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి స్థాయి 420 పడకలను 600 పడకల స్థాయికి తెచ్చేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆస్పత్రిని అకస్మికంగా తనిఖీ చేశారు. క్యాజువాలిటీ, బ్లడ్ బ్యాంక్, రేడియాలజీ ల్యాబ్, డయగ్నస్టిక్ హబ్, ఎంసీహెచ్‌లను పరిశీలించారు. విధులకు హాజరయ్యే వైద్యులు, నర్సింగ్ సిబ్బందికి చెందిన రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆస్పత్రికి వచ్చే రోగులతో ఓపికతో మాట్లాడాలని, ఎంతో బాధతో వచ్చే వారికి భరోసా కల్పించాలన్నారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో నార్మల్ డెలివరీలు పెంచాలని ఆదేశించారు. అసెంబ్లీ సెషన్స్ అయ్యాక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, డీఎంఈని పిలిపించి ఆస్పత్రిని అభివృద్ధిపై చర్చించి అమలయ్యేలా చేస్తానన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, నీటి సరఫరా, మెడికల్ వేస్ట్ తరలింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. రోగులపై వైద్యులు సేవా భావంతో నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ అనిరుధ్ అగస్త్య, ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ బి.కిరణ్‌కుమార్, నాయకులు సాధు రమేష్ రెడ్డి, మిక్కిలినేని నరేందర్, వడ్డెబోయిన నరసింహారావు, ఆళ్ల అంజిరెడ్డి, నాగండ్ల దీపక్ చౌదరి, కమతం రామకృష్ణ, అబ్దుల్ రషీద్, కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న యుగంధర్, డీఎంఏ డైరెక్టర్లు సతీష్‌బాబు, భరణికుమార్ తదితరులు

ఖమ్మం సహకారనగర్: విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పలువురు వక్తలు అన్నారు. ఆదివారం నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో డాక్టర్ మెడికల్ అకాడమీ ఆధ్వర్యంలో గిగా సక్సెస్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్, ఎస్‌బీఐటీ, ఆర్‌జేసీ విద్యాసంస్థల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ.. డాక్టర్స్ మెడికల్ అకాడమీ విద్యార్థులు ప్రతీ ఏడాది అధిక సంఖ్యలో మెడికల్ సీట్లకు ఎంపిక అవుతుండటం అభినందనీయమన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు స్టెతస్కోప్, అప్రాన్, మెమెంటోలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమి డైరెక్టర్లు రాయల సతీష్‌బాబు, ఈగా భరణికుమార్, ఫేమా కన్వీనర్ ముమ్మా శ్రీనివాసరావు, ప్రైవేటు జూనియర్ కళాశాలల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.వీరారెడ్డి, జిల్లా అధ్యక్షులు చల్లా శేషగిరిరావు పాల్గొన్నారు.

శేషుకుమార్ సేవలు మరువలేనివి

ఖమ్మం సహకారనగర్: ప్రైవేటు విద్యాసంస్థలు చాలా బలంగా ఉన్నాయని, అందుకు కారణంగా సూరపునేని శేషుకుమార్ అని, ఆయన చేసిన సేవలు మరువలేవని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం నగరంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాలులో సూరపనేని శేషుకుమార్ ద్వితీయ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో 182ప్రైవేటు పాఠశాలల నుంచి 257మంది ఉపాధ్యాయులకు సూరపనేని శేషుకుమార్ పేరున బెస్ట్ టీచర్ అవార్డులు అందించారు. ఫేమా అధ్యక్షులు ముమ్మా శ్రీనివాసరావు, శేషుకుమార్ కుటుంబ సభ్యులు, ట్రస్మా అధ్యక్షులు ఎస్.మధుసూదన్, కార్యదర్శి ఎన్.రమేష్‌రావు, అడ్వయిజర్ వై.శేఖర్‌రావు, జిల్లా అధ్యక్షుడు జి.కాంతారావు, కార్యదర్శి నాయుడు వెంకటేశ్వరరావు, టీపీజేఎంఏ రాష్ట్ర నాయకులు ఎం.వీరారెడ్డి, నాయకులు చల్లా శేషగిరి, నాయక్ నవీన్, శశిధర్‌రెడ్డి, ప్రవీణ్, నాసరయ్య,రవి, జాఫర్ మతిన్, హార్వెస్ట్ రవిమారుత్, న్యూవిజన్ ప్రసాద్, నిర్మల్ హృదయ్ సాంబశివారెడ్డి, బేబిమూన్ వీరన్న, విన్‌ఫీల్డ్ శ్రీకాంత్, నలంద సూరిబాబు, చక్రధర్, ప్రకాశ్, మోహన్‌రెడ్డి, వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

గురుకులాల్లో మెరుగైన వసతులు కల్పించాలి

ఖమ్మంరూరల్: గురుకుల విద్యాలయాల్లో మెరుగైన వసతులు కల్పించాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పి.సత్యనారాయణ అన్నారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా ఆదివారం మండలంలోని పెదతండాలోని కేజీబీవీలో నాయకులు సర్వే చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందించారు. త్వరలోనే సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ ముట్టడి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి పుల్లారావు, ఎస్.బాలరాజు, రామనాథం, వరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

'చలో హైదరాబాద్'ను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న రహిముతుల్లా

నేలకొండపల్లి: పంచాయతీ కార్మికుల వేతనాలకు ప్రత్యేక గ్రాంటును ఏర్పాటు చేయాలని, సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 30న చేపట్టనున్న చలో హైద్రాబాద్‌ను జయప్రదం చేయాలని పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండలాధ్యక్షుడు షేక్ రహిముతుల్లా డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులకు ప్రత్యేకమైన సౌకర్యాలు కల్పించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల ఉపాధ్యక్షుడు వంగూరి నాగరాజు, ఉపేందర్, జిల్లపల్లి వీరబాబు, పొట్టపింజర బాబు, బుచ్చిరాములు, కొలికపొంగు వీరబాబు, తోళ్ల వీరబాబు, షేక్ మస్తాన్, షేక్ సైదులు పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మ బోనాలు



గంగమ్మ బోనాల గంపతో యాదవులు

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నగరంలోని యాదవుల ఆధ్వర్యంలో త్రీటౌన్ ప్రాంత వాసులు గంగమ్మ బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, పగడాల నాగరాజు, వీర్ల వరప్రసాద్‌లు కొబ్బరికాయ కొట్టి పండుగను ప్రారంభించారు. తొట్టి వెంకన్న, కన్నయ్య ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో యాదవ సంఘ నాయకులు ముదుముంతల గంగరాజు, కోడి లింగయ్య, శరబంధీ, బారి మలుసూరు, సారిక రాము, అంగిరేకుల సత్యనారాయణ పాల్గొన్నారు.